క్లుప్తంగా

తహసీల్దార్‌కు జాలర్ల వినతి


వినతిపత్రం అందజేస్తున్న జాలర్లు

మణుగూరు రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షానికి రామానుజవరం గ్రామపంచాయతీ కొండాయిగూడెం గ్రామానికి చెందిన 11మంది జాలర్ల వలలు, చేపల వేట సామగ్రి వరదలో కొట్టుకుపోయాయని, తమకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ జాలర్లు గురువారం తహసీల్దార్ వి.రాఘవరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. వరదలతో తమ జీవనాధారమైన సామగ్రిని కోల్పోయామని, ప్రభుత్వం ద్వారా తమకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిశ సతీష్, జాలర్లు సిరిగిడి కోదండం, సాదిని సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

మండపాలకు అనుమతులు తప్పనిసరి

పినపాక: వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరని ఈ బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ వినాయక మండప కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, వారి పేర్లు స్టేషన్లో ఇవ్వాలని పేర్కొన్నారు. డీజేలకు, భారీ సౌండ్ బాక్సులకు ఎలాంటి అనుమతులు లేవని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహాగర్జనను విజయవంతం చేయండి

ములకలపల్లి: స్కాలర్‌షిప్ చెల్లింపులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ తదితర సమస్యల పరిష్కారానికి ఈనెల 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జనను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు రామ్‌చరణ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని జూనియర్ కాలేజీలో గురువారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ గుడ్ల పుల్లారావుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు అజిత్, సోయల్, స్వాతి, ఉదయ్, మహేశ్, వర్షిణి, శృతి, సోని ఉన్నారు.

మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించండి


మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

ములకలపల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని తహసీల్దార్ గుడ్ల పుల్లారావు సూచించారు. ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు అత్యం రాంబాబు ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. మేకల పెద్దవెంకన్న, గాదె సత్యనారాయణరెడ్డి, బిక్కుమళ్ల సుధాకర్, పద్దం బుజ్జి, ప్రభాకర్, భాస్కర్, అత్యం సాయి, ఓబులశెట్టి ప్రభాకర్, గంగిశెట్టి కామేశ్వరరావు, వెంకటరమణ, పెడిమర్రి వెంకన్న, భద్రు పాల్గొన్నారు.

‘ఉనికి కోసమే ధర్నాలు’

మణుగూరు టౌన్: మణుగూరులో వరద ముంచెత్తిన వేళ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సత్వరమే స్పందించి అధికారులతో సహాయక చర్యలు వేగంగా చేయించారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, బీఆర్ఎస్ నాయకులు ఉనికి కోసం ధర్నాలు చేస్తూ ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదన్నారు. అంతేకాక వరదతో మృతి చెందిన వారి కుటుంబాలకు 24గంటల్లో ప్రస్తుత ప్రభుత్వం రూ. 5లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కొర్సా ఆనంద్, గోరంట్ల కనకయ్య, పాల్వంచ రాములు, రహీం పాషా, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కాల్వ పూడికతీత పనులు


పనులను పరిశీలిస్తున్న ఎంపీఓ రామకృష్ణ

దుమ్ముగూడెం: మండలంలోని సీతారాంపురం గ్రామంలోని సెంటర్‌లో తూము, కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను గురువారం తొలగించారు. రెండు రోజుల క్రితం తూము పూడికుపోయి నీళ్లు బయటకు వెళ్లకుండా నిల్వ ఉంటున్నాయని గ్రామస్తులు తెలుపగా స్పందించిన అధికారులు చెత్త తొలగించే పనులను చేపట్టారు. ఎంపీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మాధవి పనులను పర్యవేక్షించారు.

ఘనంగా గురుపూజోత్సవం

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురుపూజోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి మిత్రులకు బోధనలు చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. భావి భారత పౌరుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని పలువురు వక్తలు అన్నారు. – సాక్షి నెట్‌వర్క్


అన్నపురెడ్డిపల్లి: సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


చంద్రుగొండ: మండల విద్యా వనరుల కేంద్రంలో..


గుండాల: వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ ఆధ్వర్యంలో...


భద్రాచలంటౌన్: మాట్లాడుతున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో-డైరెక్టర్ మాగంటి సాయిసూర్య


భద్రాచలంఅర్బన్: రోటరీక్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం..


దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరంలో..


బూర్గంపాడు: సారపాకలోని బ్రిలియంట్ స్కూల్‌లో..


అశ్వారావుపేటరూరల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు


దమ్మపేటలో..


మణుగూరుటౌన్: సింగరేణి హై స్కూల్‌లో..


ములకలపల్లి: విశ్రాంత ఉపాధ్యాయుడికి సత్కారం


చర్ల: గురుపూజోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం


● ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేటరూరల్: అర్హులైన పేదలకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను అందించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. గురువారం ‘మీ ఎమ్మెల్యే మీ ఇంటికి’ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో 40 మందికి మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, 16 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. అలాగే నారంవారిగూడెం-కొత్త నారంవారిగూడెం మార్గంలో భారీ వర్షాలకు పడిన గండ్లను పరిశీలించి వాటికి తక్షణమే మరమ్మతులు చేసి పూడ్చి వేయాలని స్థానిక ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల వద్దకు


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ


పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, నాయకులు జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, రేమళ్ల కేదార్‌నాథ్, అల్లాడి అబ్బాయ్, ఆళ్ల నాగేశ్వరరావు, మిండా హరి, దివాకర్, వేముల భారతి, భూషి పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ


భద్రాచలంటౌన్: బియ్యం, కూరగాయలు అందజేస్తున్న దాతలు

భద్రాచలంటౌన్: పట్టణంలోని మానవ సేవ వృద్ధాశ్రమానికి గురువారం దాతలు బియ్యం వితరణగా అందజేశారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే ముర్ల యర్రయ్య రెడ్డి సతీమణి సీతా మహాలక్ష్మీ 25వ వర్ధంతి సందర్భంగా మానవ సేవ ఆర్గనైజేషన్ అన్నదానం నిర్వహించి క్వింటా బియ్యం, కూరగాయలు అందజేశారు. ముర్ల రమేష్, పంథా ఆనంద్, తొడేటి స్వర్ణలత, కందుకూరి కనక శ్రీ, బర్ల ప్రభాకర్, ఉమాదేవి, సిరివేని లలిత కుమారి, మామిళ్ళ రాంబాబు, బసవ రూత్ రోజా, గుంటి రాజేష్, తమ్మిశెట్టి రత్నం, గోపి పాల్గొన్నారు .

పీహెచ్‌సీలో పండ్లు..


పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ దీపక్‌రెడ్డి

ములకలపల్లి: మండలకేంద్రంలోని మంగపేట పీహెచ్‌సీలో పాల్వంచ బాపూజీనగర్‌కు చెందిన యేసు కరుణా సువార్తా మందిరం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం పండ్లు, బెడ్లు వితరణగా అందజేశారు. 25 మంది గర్భిణీలతోపాటు ఐదు గురు రోగులకు వైద్యాధికారి దీపక్‌రెడ్డి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు ప్రభుదాస్, సురేశ్, రవి, కిరణ్, సంజీవ్‌కుమార్, విజయ్, కాటమయ్య, మధు, శ్రీను ఉన్నారు.

వైద్యశిబిరాలు..

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని అబ్బుగూడెం గ్రామంలో ఎర్రగుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మండల వైద్యాధికారిణి ప్రియాంక పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. హెచ్ఈఓ రాంప్రసాద్, ఏఎన్ఎం సుశీల, జయలక్ష్మి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలపరిధిలోని ఆనందపురం గ్రామంలో కేపీ.జగన్నాథపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి రాజు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంఎల్ హెచ్‌పీ సాయిశృతి, ఏఎన్ఎంలు వీరభద్రమ్మ, అనురాధ, ఉప్పలయ్య, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: మండల వ్యాప్తంగా వరద ముంపునకు గురైన 14 ప్రాంతాల్లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారి శివకుమార్, సిబ్బంది పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటి సర్వేతో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.


మణుగూరు రూరల్: పరీక్షలు చేస్తున్న సిబ్బంది


అన్నపురెడ్డిపల్లిలో..

రిలే దీక్షలు జయప్రదం చేయాలి

దుమ్ముగూడెం: భద్రాచలం డివిజన్‌లో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30 నుంచి భద్రాచలం ఐటీడీఏ ఎదుట చేపట్టే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ విద్యార్థుల కోసం న్యాయ కళాశాల, ఎస్ఎమ్ హెచ్ సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్, లా కోచింగ్ సెంటర్లలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వెంకటేశ్వర్లు, ఇర్పా ముదరాజు, మడి సీతారాములు, రాముడు, కారం నరసింహారావు, కారం కోటమ్మ, మడి లక్ష్మీ, ఇర్పా జయ, కనకమ్మ, కారం పున్నమ్మ, రాజేష్, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలచెరువు గండి పూడ్చివేత

అశ్వాపురం: మండలంలో ప్రధాన సాగునీటి వనరైన తుమ్మలచెరువు ప్రధాన తూము సమీపంలో గండి పడగా రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన డీఈ రమేష్‌బాబు, ఏఈ భాస్కర్ తుమ్మలచెరువును సందర్శించి గురువారం గండి పూడ్పించేశారు. ఈ కార్యక్రమంలో లష్కర్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

సాయి ఆలయంలో పూజలు

మణుగూరు రూరల్ : మండలంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా సాయినాథుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసం భిక్షపతి, సరోజ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా వారిని ఆలయకమిటీ సభ్యులు సన్మానించారు. సభ్యులు దోసపాటి నాగేశ్వరరావు, సీహెచ్ బాలకేశవరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న, సాయి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.


అన్నదాతలకు సన్మానం..

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

● ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం: భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులు, ప్రజలు అధైర్యపడొద్దని ప్రభుత్వ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వరద ముంపు గ్రామాల గిరిజనులకు భరోసా కల్పించారు. మండలంలో ఇటీవల భారీ వర్షాలకు వరద ముంపునకు గురైన గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే పాయం పర్యటించారు. తుమ్మలచెరువులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాటి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వెంకటాపురంలో వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన నీలమయ్య, ఆదెమ్మ కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం అందించిందని భవిష్యత్‌లో ప్రభుత్వ పక్షాన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, ఎంపీడీఓ వరప్రసాద్, ఏఓ సాయిశంతన్‌కుమార్, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాకా రాములు, పాయం భద్రమ్మ, వంకా సత్యనారాయణ, కమటం నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరెడ్డి వెంకటరెడ్డి, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తూము వీరరాఘవులు, ఆవుల రవి, రాగం మల్లయ్య, సురకంటి.వెంకటరమణారెడ్డి, పర్వత నరేష్, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు


మాట్లాడుతున్న ఆర్డీఓ దామోదర్‌రావు

భద్రాచలం: భద్రాచలం గోదావరిలో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, నష్టం జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని భద్రాచలం ఆర్డీఓ దామోదర్ రావు అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై తీసుకోవాల్సిన కార్యాచరణపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, అగ్నిమాపక, విద్యుత్, దేవస్థాన శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలన్నారు. అధికార యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ రూపొందించిన రూట్ మ్యాప్ మేరకు నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే రోడ్లకు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి నుంచి ధృవీకరణ తీసుకోవాలని, ప్రతీ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజఈతగాళ్లను, రక్షణ సామగ్రి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్‌అండ్‌బీ ఈఈ హరిలాల్, దేవస్థానం ఈఈ రవీందర్, ఐటీసీ నుంచి చంగల్ రావు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూలిన పూరిల్లు

చర్ల: వర్షాలకు మండలంలోని రాళ్లగూడెంలో ఒక పూరిల్లు గురువారం తెల్లవారుజామున నేల కూలింది. గ్రామానికి చెందిన కండెల సారమ్మకు చెందిన పూరిళ్ల పునాదులు పూర్తిగా నానిపోయి ఇళ్లు పడిపోయింది. దీంతో స్థానికులు ఇంట్లోని సామగ్రిని బయటకు తీసుకు వచ్చి ఈమెను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తనని ఆదుకోవాలని బాధితురాలు కోరుతోంది.



పంటల పరిశీలన


పంటను పరిశీలిస్తున్న ఏఓ శంకర్

బూర్గంపాడు: భారీ వర్షాలు, వరదలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేస్తున్నారు. గురువారం మండల వ్యవసాయ అధికారి శంకర్, ఏఈఓలు ప్రసాద్, శృతి, పవన్‌లు పలు గ్రామాలలో పంటలను పరిశీలించి నష్ట వివరాలను నమోదు చేశారు. పంటనష్టం నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని ఏఓ శంకర్ తెలిపారు.

అక్రమ కట్టడాలను తొలగించాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తక్షణమే వాటిని కూల్చివేసి ఎల్‌టీఆర్ కేసులు నమోదు చేసే విధంగా చొరవ తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ గురువారం భద్రాచలం వచ్చిన ఎంపీ పోరిక బలరాం నాయక్‌కు, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని, పంచాయతీ, రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం లేదని ఆరోపించారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొందరు డాక్టర్లు ఇతర ప్రాంతాలకు బదిలీ అయినా డిప్యూటేషన్ల పేరుతో ఇక్కడికి రావడం వారి ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణకేనని విమర్శించారు.


వినతిపత్రం అందజేస్తున్న పూనెం ప్రదీప్

హెచ్‌ఐవీపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

దుమ్ముగూడెం: మండలంలోని తూరుబాక గ్రామంలో వైఆర్‌జీకేర్ లింక్ వర్కర్ స్కీం వారి ఆధ్వర్యంలో గురువారం హెచ్ఐవీ, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కావేరి, వర్కర్ జరీనా మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు రక్త పరీక్షలు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా చేస్తారని అందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ జరీనా, ఎస్ఎన్ఓ ధర్మారావు, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, ఏయన్ఎంలు నాగమణి, పద్మ, అంగన్వాడీ, ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్మానం

చర్ల: మండలంలోని బూరుగుపాడు గ్రామానికి గ్రావెల్ రోడ్డు వేయించిన హెచ్‌ఎం సవలం వీరాస్వామిని గురువారం గురుపూజోత్సవం సందర్భంగా వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో సన్మానించారు. కల్యాణ పరిషత్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముమ్మరంగా హెల్త్ సర్వే..


ఇంటింటి సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది


పునరావాస కేంద్రాల్లో అల్పాహారం ఏర్పాటు

మణుగూరు టౌన్: మున్సిపాలిటీ పరిధితో పాటు సమితిసింగారం పంచాయతీలో జరిగిన ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ముమ్మరంగా రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారు. వైద్య సిబ్బంది వరదల్లోనూ ఇంటింటికి తిరుగుతూ జ్వరపీడితులను గుర్తిస్తూ వివరాలు నమోదు చేసుకుని ఆస్పత్రికి తరలిస్తూ మెరుగైన వైద్యం అందిస్తున్నారు. మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో గాంధీనగర్, మేదర బస్తీలలో కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను సిబ్బందితో తొలగించారు. బుధవారం రాత్రి తీవ్ర వర్షం రావడంతో గురువారం తెల్లవారుజామున కోడిపుంజుల వాగు వరద ప్రవాహం సమితిసింగారంలోని పాత పోలీస్‌లైన్‌పై ప్రభావం చూపి వరద నీరు భారీగా చేరింది. స్థానికుల సమాచారం మేరకు అప్రమత్తమైన సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడప్రసాద్, తహసీల్దార్ రాఘవరెడ్డి ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేశారు. వర్షాల నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లోనే ఉండాలన్నారు.